క్లుప్తంగా

నిందితులను కఠినంగా శిక్షించాలి

పెర్కిట్(ఆర్మూర్): కలకత్తాలో జూనియర్ డాక్టర్ అభయపై అత్యాచారం చేసి దారుణ హత్యకు ఒడిగట్టిన నిందితులను కఠినంగా శిక్షించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశారు. మామిడిపల్లిలో మంగళవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. నిందితులను పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం వెంటనే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు సూర్య శివాజీ, మగ్దుం పటేల్, వరుణా రెడ్డి, అలీమ్ భాయ్, లక్ష్మణ్, లతీఫ్, కాజా పటేల్, గంగాధర్, షమీ తదితరులు పాల్గొన్నారు.

బీసీల జోలికి వస్తే ఊరుకోం



పెర్కిట్(ఆర్మూర్): కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదని తెలంగాణ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బగోని అశోక్‌గౌడ్ అన్నారు. మామిడిపల్లిలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం జీవో 29 తీసుకువచ్చి బీసీల కడుపు కోతకు గురిచేస్తుందని మండిపడ్డారు. వెంటనే జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేపట్టాలన్నారు. అలాగే ఐదు శాతం లేని అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ తీసుకువచ్చి పదిశాతం రిజర్వేషన్ కల్పించడం సరైంది కాదన్నారు. నాయకులు కొప్పు మదు, నరేష్, శేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు త్వరగా పూర్తి చేయాలి



నందిపేట్ (ఆర్మూర్): బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సత్వరంగా పూర్తి చేయాలని సభ్యత్వ నమోదు అబ్జర్వర్ కోటపాటి నరసింహనాయుడు కోరారు. ఉమ్మడి నందిపేట్ మండల సభ్యత్వ సమీక్ష సమావేశం మంగళవారం స్థానిక పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో నిర్వహించారు. ఈసందర్భంగా కోటపాటి మాట్లాడుతూ.. పార్టీ కోసం కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలన్నారు. నాయకులు గంగోని సంతోష్, రాజు, సాయికుమార్, సురేష్, నర్సాగౌడ్, సురేందర్, గంగాధర్, శ్రీనివాస్, మల్లయ్య, తారక్, ముత్తి రెడ్డి, హరీష్ గౌడ్ పాల్గొన్నారు.

పట్టభద్రుల ఓటుపై అవగాహన

రుద్రూర్: మండలంలోని మోడల్ స్కూల్, కళాశాలలో మంగళవారం తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ నాయకుడు కృష్ణారావు పట్టభద్రుల ఓటరు నమోదుపై అవగాహన కల్పించారు. రాబోవు ఆదిలాబాద్-కరీంనగర్-మెదక్-నిజామాబాద్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో సీపీఎస్ ఉద్యమకారుడునైన తనను గెలిపించి మండలికి పంపాలని అధ్యాపకులను కోరారు. సంఘ ప్రతినిధులు గోపాల్, దినేష్, నారాయణ, వినోద్ పాల్గొన్నారు.


వ్యవసాయ క్షేత్రం పరిశీలన

రుద్రూర్: కోటగిరి మండలం రాంపూర్ శివారులోని వ్యవసాయ క్షేత్రాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో పరిశీలించారు. రాంపూర్ గ్రామానికి చెందిన ఒకరు ప్రభుత్వం కేటాయించిన భూమిలో కాకుండా మరోక భూమిలో కబ్జాలో ఉన్నారని స్థానికులు కొందరు ఫిర్యాదు చేశారు. ఈమేరకు ఆయన భూమిని పరిశీలించి సరిహద్దులు, సర్వే వివరాలు తెలుసుకున్నారు. కోటగిరి తహసీల్దార్ గంగాధర్, స్థానిక రైతులు ఉన్నారు.

బాల్కొండ ఖిల్లా సందర్శన

బాల్కొండ: మండల కేంద్రంలోని ఖిల్లాను మంగళవారం పురావస్తు శాఖ ప్రత్యేకాధికారి ధీరజ్ ఆధ్వర్యంలో అధికారులు సందర్శించారు. ఖిల్లా భూముల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఖిల్లాను పర్యాటకంగా అభివృద్ధి కోసం చేయాల్సిన పనుల వివరాలను గురించి చర్చించారు. ఉన్నతాధికారులకు త్వరలోనే నివేదిక అందిస్తామన్నారు. పురావస్తుశాఖ మ్యూజియం అధికారి రాజేందర్, ఖిల్లా పరిరక్షణ సమితి అధ్యక్షుడు నర్సింగ్ రావు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్లపై ధాన్యం ఆరబెట్టొద్దు



మాక్లూర్: రోడ్లపై వరి ధాన్యం ఆరపెట్టటం సరికాదని ఎస్సై రాజశేఖర్ రైతులకు సూచించారు. మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ఆయన పర్యటించి రైతులతో మాట్లాడారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. రైతులు స్పందించి, ధాన్యాన్ని ఇతర మైదాన ప్రాంతాల్లో ఆరబెట్టుకోవాలన్నారు. రోడ్లపై ఆరబెడితే కేసులు నమోదు చేస్తామన్నారు.

ప్రారంభమైన దీపావళి సందడి

- ఆర్మూర్ పట్టణంలో ఏర్పాటైన ప్రమిదల దుకాణాలు
- ప్రజలను ఆకట్టుకుంటున్న విభిన్న రకాలు



విభిన్న రూపాల్లో ఉన్న ప్రమిదలు



ఆర్మూర్‌లో ఏర్పాటైన ప్రమిదల దుకాణం

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో దీపావళి సందడి మొదలైంది. పండుగలకు కొన్ని రోజులే ఉండటంతో పట్టణంలోని ప్రధాన ప్రాంతాల్లో ప్రమిదల దుకాణాలు వెలిశాయి. దీంతో ప్రజలు పండుగ సామగ్రి కొనుగోళ్లలో బిజీ అయ్యారు. ప్రజలను ఆకట్టుకునేలా మార్కెట్‌లో విభిన్న రకాల ప్రమిదలు అందుబాటులో లభిస్తున్నాయి.

ఇతర రాష్ట్రాల నుంచి సరఫరా..

మట్టి ప్రమిదలు లేకుండా దీపావళీ పండుగను ఊహించలేం. ఇవి దీపావళికి ప్రత్యేక అతిథులు. పండుగ రోజు ప్రతి ఇంటింటా కాంతులు వెదజల్లేది మట్టి ప్రమిదలు. దీపావళి పండుగ నుంచి కార్తీక మాసం పూర్తియ్యేవరకు ఇంటిని నిత్యనూతనంగా చేసేది ప్రమిదలే. కాగ కాలనుగుణంగా తమ రూపు రేఖలను మార్చుకుంటున్నాయి ప్రమిదలు. ప్రస్తుతం విభిన్నరీతుల్లో తయారు చేసిన ప్రమిదలు పట్టణ ప్రజలను ఆకట్టుకుంటున్నాయి. లక్ష్మీదేవి, వినాయకుడు, వెంకటేశ్వరస్వామి, ఎలుక, తదితర దేవతామూర్తులు ఉన్న ప్రమిదలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. అంతేగాక ఏనుగు, హంస, శంకు ఆకారం, కొబ్బరికాయ, కలువపువ్వు తదితర ఆకారల్లోని ప్రమిదలను పట్టణ వాసులు అధికంగా కొనగులు చేస్తున్నారు. పట్టణంలో పాతబస్టాండ్, కొత్త బస్టాండ్, మామిడిపల్లి, పెర్కిట్ తదితర ప్రాంతల్లో ప్రమీదల దుకాణాలు దర్శనమిస్తున్నాయి. డజను ప్రమిదలు రూ.50నుంచి రూ. 500వరకు ఉన్నాయి, ఫ్లోటింగ్‌క్యాండిల్స్ రూ.20 నుంచి రూ.100 వరకు మార్కెట్‌లో అందుబాటులో ఉన్నాయి. మట్టి ప్రమీదలు కలకత్తా, మధ్యప్రదేశ్, రాజస్తాన్, ఉబ్లి నుంచి తీసుకోవచ్చి విక్రయిస్తున్నట్లు విక్రయదారులు పేర్కొంటున్నారు.

అన్ని రకాలు అందుబాటులో..



దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని కళాకృతులతో కూడిన ప్రమిదలను అందుబాటు ఉంచాము. చాలా రకాల ప్రమిదలు అమ్మకాని సిద్ధంగా ఉన్నాయి. ఆర్మూర్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాలకు చెందిన ప్రజలు ప్రమిదల కొనుగోలు వస్తున్నారు.

– గురుబుస, వ్యాపారి, ఆర్మూర్

దీపావళికి ప్రత్యేకం ప్రమిదలు..



దీపావళి రోజు ప్రతి ఇంటి ముందు విభిన్న రూపాల్లో ఉన్న ప్రమిదలతో దీపాలు వెలిగిస్తే ఇంటి ఆవరణమంతా కాంతులతో వెలిగిపోతుంది. అదేవిధంగా చూడటానికి అందంగా కనిపిస్తుంది. దీపావళీ రోజు మాత్రమే ఎక్కువగా ప్రమిదల్లో దీపాలు వెలిగిస్తాం.

– గౌతమి, ఆర్మూర్

కుమురం భీమ్‌కు ఘన నివాళి



చేపూర్‌లో కుమురం భీం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఆదివాసీ నాయక్‌పోడ్ కులస్తులు



నడ్కుడ గాదేపల్లిలో..

సాక్షి నెట్‌వర్క్: ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో మంగళవారం ఆదివాసి పోరాట యోధుడు కుమురం భీమ్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా నియోజకవర్గాల్లోని పలు మండలాలు, గ్రామాల్లో భీమ్ విగ్రహాలు, చిత్రపటాలకు ఆదివాసి నాయక్‌పోడ్ సంఘం నాయకులు పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు. పలువురు నాయకులు మాట్లాడుతూ.. భీమ్ చేసిన పోరాటాలను కొనియాడారు. జల్ జంగిల్ జమీన్ నినాదంతో నిజాం సర్కారుతో పోరాడిన కుమురం భీమ్ గిరిజనులకు ఆరాధ్య దైవంగా చరిత్రలో నిలిచిపోయారన్నారు.



మాణిక్‌బండార్‌లో..



ముప్కాల్ మండల కేంద్రంలో..

పశువులకు టీకాలు



మాక్లూర్/రుద్రూర్: మాక్లూర్, రుద్రూర్, పోతంగల్ మండలాల్లోని పలు గ్రామాల్లో పశువులకు మంగళవారం పశువైద్య సిబ్బంది గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పాడి రైతులు తమ పశువులకు వ్యాధులు రాకుండ టీకాలు తప్పక వేయించాలని సిబ్బంది తెలిపారు.

ఆధ్యాత్మికం..

- ఘనంగా ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవం



పెర్కిట్(ఆర్మూర్): కొటార్మూర్ రేణుక ఎల్లమ్మ ఆలయ 14వ వార్షికోత్సవాలు మంగళవారం గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకలకు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ లావణ్య అయ్యప్ప శ్రీనివాస్, గౌడ సంఘ ప్రతినిధులు నరేష్ గౌడ్, లింగా గౌడ్, సాగర్ గౌడ్, వెంకట్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, దత్తు గౌడ్ పాల్గొన్నారు.

పెండింగ్ డీఏలు విడుదల చేయాలి



ఆర్మూర్‌లో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు



డొంకేశ్వర్‌లో..



కమ్మర్‌పల్లి మండలంలో..

ఆర్మూర్‌టౌన్/డొంకేశ్వర్(ఆర్మూర్)/కమ్మర్‌పల్లి: పెండింగ్‌లో ఉన్న డీఏలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈమేరకు మంగళవారం ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాలోని పలు మండలాల్లో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జిలను ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్ బిల్లులు, డీఏలు చెల్లించి, పీఆర్‌సీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ మహిళా ప్రాంగణంలో రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎంపీహెచ్‌డబ్ల్యూ(ఎఫ్) శిక్షణ తరగతులు ప్రారంభిస్తున్నట్లు ప్రాంగణం మేనేజర్ ఆర్ రాజశ్రీ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల అర్హులైన ఎస్సీ, ఎస్టీ మహిళ అభ్యర్థినులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఎస్సెస్సీ, ఇంటర్ మెమోలు, టీసీ, బోనాఫైడ్, కమ్యునిటీ, రెసిడెన్స్ సర్టిఫికేట్, రెండు పీపీ సైజ్ ఫోటోలు, రూ.200 డిమాండ్ డ్రాఫ్టుతో ఈ నెల 26లోపు మీసేవా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 83094 63939, 9440355435, 8332949550ను సంప్రదించాలన్నారు.

ఆలయాలపై దాడులు చేస్తే ఊరుకోం

- నిందితులను కఠినంగా శిక్షించాలి
- హిందూసంఘాల డిమాండ్
- అంకాపూర్, చందూర్‌లలో ధర్నా

పెర్కిట్(ఆర్మూర్)/వర్ని: హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ ఆలయాలను ధ్వంసం చేస్తే ఊరుకోమని హిందూ సంఘాల నాయకులు హెచ్చరించారు. ఆలయాల ధ్వంసంపై రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఆలయాలపై దాడులను ఖండిస్తూ మంగళవారం ఆర్మూర్ మండలం అంకాపూర్ 63వ నెంబరు జాతీయ రహదారిపై అంకాపూర్ హిందూ సమితి ఆధ్వర్యంలో మహాధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హైదరబాద్‌లో ముత్యాలమ్మ గుడిని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని ధర్నా చేస్తున్న వారిని శాంతింప చేయ డంతో ధర్నా విరమించారు. చందూర్ మండల కేంద్రంలోనూ హిందూ ఐక్య వేదిక ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అంకాపూర్ హిందూ సమితి అధ్యక్షుడు సల్ల బొర్రయ్య, నాయకులు జెస్సు అనిల్, మాడిశెట్టి విఠల్, అశోక్, గణేష్ సింగ్, రాజురెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సాయిబాబా, శ్రీనివాస్, శివకిరణ్, వెంకన్న, సాయికృష్ణ, బస్నీరెడ్డి ఉన్నారు.





అంకాపూర్‌లో ధర్నా చేస్తున్న హిందూ సమితి సభ్యులు.. చందూరులో

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు





మోర్తాడ్‌లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న సొసైటీ ప్రతినిధులు.. బాబాపూర్ గ్రామంలో..



రామన్నపేట్‌లో..

మోర్తాడ్/వేల్పూర్: రైతులు తమ ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా, ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలో విక్రయించి లబ్ధి పొందాలని సహకార సంఘాల ప్రతినిధులు, అధికారులు సూచించారు. మోర్తాడ్ సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను మంగళవారం చైర్మన్ బద్దం అశోక్‌రెడ్డి ప్రారంభించారు. భీమ్‌గల్ మండలం బాబాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహించే వరి ధాన్యం కొనుగోళు కేంద్రాన్ని కమ్మర్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్య, ఏపీఎం రవీందర్ ప్రారంభించారు. వేల్పూర్ మండలంలోని రామన్నపేట్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ కొత్తింటి ముత్యంరెడ్డి, వైస్‌చైర్మన్ గడ్డం నర్సారెడ్డి కలిసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. రైతులందరి ధాన్యం కొనుగోలు చేసేంత వరకు కేంద్రాలు కొనసాగుతాయన్నారు.

ముగ్గురి బైండోవర్

వర్ని(మోస్రా): మండలంలోని చింతకుంట గ్రామానికి చెందిన ముగ్గురిని అటవీశాఖ అధికారులు మోస్రా తహసీల్దార్ మారుతి ఎదుట మంగళవారం బైండోవర్ చేశారు. జూన్‌లో చింతకుంట అటవీ ప్రాంతంలో చెట్లను నరికి అటవీ భూమిని చదును చేస్తున్నారని ఫిర్యాదు రావడంతో సదరు వ్యక్తులపై చర్య తీసుకొని తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 -	మిస్టర్ ఫర్‌ఫెక్ట్(తెలుగు)-10.20 1.30 7.10 10.20
స్క్రీన్-2 -	దేవర పార్ట్-1 (తెలుగు)-11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3 -	జనక అయితే గనక(తెలుగు)-12.45 లవ్‌రెడ్డి(తెలుగు)-3.45 వేట్టయన్(తెలుగు)-8.45 10.15
స్క్రీన్-4 -	విశ్వం (తెలుగు)-12.15 10.00 వేట్టయన్(తెలుగు)-3.00 జనక అయితే గనక(తెలుగు)-7.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	విశ్వం (తెలుగు) - 10.20, 1.20, 4.20 10.30, దేవర పార్ట్-1 (తెలుగు)- 7.25
స్క్రీన్-2	కల్లుకంపౌండ్(తెలుగు)-10.40, జనక అయితే గనక(తెలుగు)-1.30, లవ్‌రెడ్డి (తెలుగు)-4.30, జిగ్రా(హిందీ)- 10.30
స్క్రీన్-3	వేట్టయన్(తెలుగు)- 10.30 4.35 7.40 10.40, ఖడ్గం(తెలుగు)-1.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	వేట్టయన్(తెలుగు)- 10:10
	ది వైల్డ్ రోబోట్ (తెలుగు) - 1.40, 7.45, 10.15, దేవర పార్ట్-1(తెలుగు)- 4.10
స్క్రీన్-2	ది వైల్డ్ రోబోట్(తెలుగు)-10.30, విశ్వం (తెలుగు) - 1.00 7.15, జనక అయితే గనక (తెలుగు)-4.15 10.30
స్క్రీన్-3	ఇద్దరు (తెలుగు)-10.00, లవ్‌రెడ్డి (తెలుగు) - 1.00 7.30, వేట్టయన్ (తెలుగు) - 4.00, ఖడ్గం (తెలుగు) - 10.30
స్క్రీన్ -4	రివెంజ్(తెలుగు)-10.25, వీక్షణం(తెలుగు) - 1.20, జిగ్రా(హిందీ) -4.00, వేట్టయన్(తెలుగు)-10.40
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	జనక అయితే గనక (తెలుగు)
నటరాజ్	విశ్వం (తెలుగు)
విజయ్	వేట్టయన్(తెలుగు)

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	79,100	వెండి (కిలో)	96,000
22 క్యారెట్స్	72,980		

– నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

సంక్షిప్తం

క్యాన్సర్‌పై అవగాహన ర్యాలీ

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలో మంగళవారం లయన్స్ క్లబ్ వివిధ శాఖల ఆధ్వర్యంలో క్యాన్సర్ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పట్టణ సీఐ వెంకట నారాయణ, లయన్స్ క్లబ్‌ల ప్రతినిధులు బసవేశ్వర్‌రావ్, కోడాలి కిశోర్‌కుమార్, కొయ్యాడ శ్రీనివాస్, చక్రవర్తి, రంగారావు, శ్రీనివాస్‌రావ్, బాల గంగాధర్, ఎన్ శ్రీనివాస్‌రావ్, రమేష్, సుబ్బారావ్ పాల్గొని మాట్లాడారు. ప్రజలకు, విద్యార్థులకు క్యాన్సర్‌పై అవగాహన కల్పించారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచాలి

వర్ని: ప్రజలు పరిసరాలను శుభ్రంగా ఉంచాలని వైద్య సిబ్బంది సూచించారు. మండలంలోని సేవాలాల్ తండా, డిపో తండా, శ్రీనివాస కాలనీలో మంగళవారం వైద్యారోగ్య సిబ్బంది జ్వర సర్వే నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించి, నివాస ప్రాంతాల వద్ద నిల్వ ఉన్న నీటిని తొలగించి, పరిశుభ్రత గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో వైద్యశాఖ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌కో ఏఈల బాధ్యతల స్వీకరణ

నందిపేట్ (ఆర్మూర్): నందిపేట విద్యుత్ సబ్ డివిజన్‌లోని నాలుగు సెక్షన్ల పరిధిలో మంగళవారం నలుగురు అసిస్టెంట్ ఇంజనీర్లు బాధ్యతలు స్వీకరించినట్లు ఏడీఈ అశోక్ కుమార్ తెలిపారు. నందిపేట సెక్షన్ ఏఈగా తూము రవి, నూత్‌పల్లి ఏఈగా రమేష్, మాక్లూర్ సెక్షన్ ఏఈగా మిథున్, గొట్టుముక్కల సెక్షన్ ఏఈగా సయ్యద్ ఇలియాస్ హైమద్ బాధ్యతలు స్వీకరించినట్లు ఆయన తెలిపారు

విరాళాల అందజేత

బోధన్: సాలూర మండల కేంద్రానికి చెందిన మాజీ ఎంపీపీ బుద్దె సావిత్రి భర్త సీనియర్ నాయకుడు దివంగత బుద్దె రాజేశ్వర్ విగ్రహాన్ని గ్రామ శివారులో ప్రతిష్టించేందుకు నిర్మాణ పనులు చేపట్టారు. మంగళవారం విగ్రహ ప్రతిష్టాపనకు ఆయన అభిమానులు సాక్కం సాయిలు రూ. 50వేలు, బచ్చు హన్మాండు రూ. 5వేలు, కన్నె సాయిలు రూ. 2,500లు విరాళాలు అందించారు.

బోధన్‌లో కుక్కల పట్టివేత

బోధన్‌టౌన్(బోధన్): పట్టణంలోని వీధి కుక్కలను మంగళవారం బల్దియా సిబ్బంది పట్టుకొని నిజామాబాద్‌లో గల స్టేర్‌లైజేషన్ సెంటర్‌కు తరలించారు. వార్డుల్లో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న కుక్కలను పట్టుకున్నామని సానిటేషన్ ఇన్‌చార్జి గణేష్ తెలిపారు.

ఉపాధ్యాయ ధర్మదీక్షను విజయవంతం చేయాలి

బాల్కొండ: ఉపాధ్యాయుల డిమాండ్‌లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న నిర్వహించనున్న ఉపాధ్యాయ ధర్మ దీక్షను విజయవంతం చేయాలని సంఘ ఉపాధ్యాయులు పిలుపునిచ్చారు. ఈమేరకు కార్యక్రమ కరపత్రాలను మంగళవారం మెండోరా మండలం పోచంపాడ్‌లోని ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.

బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం అధ్యక్షుడిగా అశోక్

బాల్కొండ: బాల్కొండ నియోజకవర్గ బీసీ గ్రాడ్యుయేషన్ ఫోరం అధ్యక్షుడిగా మండలంలోని చిట్టాపూర్‌కు చెందిన అశోక్‌గౌడ్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం 29 జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల జోలికి వస్తే ఊరుకునేది లేదని సీఎం రేవంత్‌రెడ్డిని హెచ్చరించారు.

ఆర్థికసాయం అందజేత

కమ్మర్‌పల్లి: మండలంలోని ఉప్లూర్‌లో ఓ బాధితుడికి మంగళవారం కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి సునీల్‌రెడ్డి సహకారంతో స్థానిక కాంగ్రెస్ నాయకులు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నాయకులు కొమ్ముల రవీందర్‌రెడ్డి, గంగారెడ్డి, రవి, రాజశేఖర్, రాజారెడ్డి, నరేందర్, నరేష్ పాల్గొన్నారు.

ఏఎంసీ చైర్మన్‌కు సన్మానం

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నర్సయ్యను మంగళవారం మండల అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. అదేవిధంగా ఇటీవల ఉపాధ్యాయ ఉద్యోగం సాధించిన రాజశేఖర్, వరుణ్, కృష్ణమూర్తి, శేఖర్‌లను సన్మానించారు. నాయకులు సుంకరి విజయ్‌కుమార్, నిజామాబాద్ బస్ డిపో మేనేజర్ నల్ల సాయన్న, ఎంఈవో ఆంధ్రయ్య, కనక గంగాధర్, తెడ్డు రమేష్, పోడేటి శంకర్, సింగారి రాజేశ్వర్ పాల్గొన్నారు.

మాల సంఘ భవన నిర్మాణానికి కృషి

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పోచమ్మ గల్లీలో అంబేడ్కర్ మాల సంఘ భవనం నిర్మాణానికి కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి పొద్దుటూరి వినయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. పట్టణంలో మంగళవారం ఆయన సంఘం సభ్యులతో మాట్లాడారు. అనంతరం మాల సంఘం సభ్యులు వినయ్‌రెడ్డిని సత్కరించారు. మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్‌దేవి లావణ్య, నాయకులు భూషన్, మురళిధర్, మారుతిరెడ్డి, పింజ భాజన్న, సుదర్శన్, నీరడి బాలరాజ్ పాల్గొన్నారు.

ఏఐపీకేఎంఎస్ మండల నాయకుడి మృతి

బోధన్: సాలూర మండలంలోని ఖాజాపూర్ గ్రామానికి చెందిన అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం (ఏఐపీకేఎంఎస్) ఉమ్మడి మండల నాయకుడు చింతం గంగారాం (60) అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు.

పరీక్షలకు సన్నద్ధం చేయాలి

పెర్కిట్(ఆర్మూర్): సమ్మెటీవ్ పరీక్షలకు విద్యార్థులను సన్నదం చేయాలని డీసీఈబీ సెక్రటరీ సీతయ్య సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ తెలుగు మీడియం ప్రభుత్వ పాఠశాలను మంగళవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలు బాగా రాయాలని సూచించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించారు. హెచ్‌ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోడప్రతుల ఆవిష్కరణ

ఆర్మూర్‌టౌన్: పట్టణంలో స్వేరోస్ నెట్వర్క్ జిల్లా అధ్యక్షుడు జైపాల్ ఆధ్వర్యంలో స్వేరోస్ జాతీయ సమావేశం గోడప్రతులను ఆవిష్కరించారు. ఈసందర్భంగా రాష్ట్ర సెక్రెటరి సాయి పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి స్వేరోస్ చైర్మన్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ హాజరువుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. నాయకులు అవినాష్, ఆనంద్, శ్రీనివాస్, సూర్యం, రంజిత్ తదితరులు పాల్గొన్నారు.